బడుగుదేశాల అభివృద్ధికి, సమగ్ర సంపూర్ణ నిరాయుధీకరణ అత్యావసరం

ప్రజానీకం యుద్ధోన్మాదశక్తుల ఆటలను కట్టించాలి

సమగ్ర, సంపూర్ణ నిరాయుధీకరణ వలన ప్రపంచానికి కలిగేలాభాలూ, మానవాళికి ఒనగూరే శాంతిని గురించి, గత ఆదివారం సంచికలో ప్రకటించిన వ్యాసంలో రచయిత చర్చించారు అట్టి నిరాయుధీకరణవలన, బడుగు దేశాలకు కలుగు ప్రత్యేక లాభాలను గురించి ఈ వ్యాసంలో చర్చించారు.

ఇప్పటికే జరిగిన అనేక అణు పరీక్షలవల్ల బహిర్వాతావరణం కొంత కలుషితమైంది. వేటికీ హి రో షి మా నా గా ం బు దెబ్బతిన్నవాటి వ్యక్తులు మంచాలమీదనే నా నా యాతనలు పడుతున్నట్లు వార్తలు వింటున్నాం. ఈ పరీక్షలవల్ల రేడియో ధార్మిక ధూళి రేణువులు గాలిలో, నీటిలో, భూమిలో కలవడంద్వారా మనం తినే ఆహార పదార్థాలలోకి ఎక్కే అవకాశం వుంది. జంతువులలో వాటి దుష్ప్రభావం వుంటుంది. వృక్ష జాతి పెరుగుదలను ఈ రేడియో ధార్మిక శక్తి తుంటుపరుస్తుంది. పైగా రేడియో ధార్మిక విషధూళి రేణువులు అవసువాల్లోకి ఏర్పాడ్డిగానో ప్రవేశించి, వాటి విధ్వంస కార్యక్రమాన్ని శరీరంలో కొనసాగిస్తాయి. అందువల్ల ఈ విషధూళి సోకినవెంటనే ఆ ప్రమాదాన్ని శరీరంలో ఆనవాళ్లనే కనిపెట్టడం ఇంకా, మన దురదృష్ట కళాత్మా సైన్స్ సాధించలేదు.

కొన్ని జంతువులపై జరిపిన ప్రయోగాల్నిబట్టి ఇన్నిగంటల రేడియో ధార్మిక విషధూళి జీవకణాలపై తీవ్రమైన ప్రభావం కలుగచేస్తుందని రుజువైంది. ఈ విషధూళి ఎంత పెరిగితే అంతగా భావితరాలవారిలో వంశపారంపర్యా అంగవైకల్యం ప్రాప్తిస్తుంది. ఈ విధంగా ఈ అణు పరీక్షలకు పూనుకోకుండా వుంటే ఆ పాటవానికయ్యే ఖర్చుతో, ఏటా ప్రపంచంలో అంటు వ్యాధులు ముఖ్యంగా మలేరియావల్ల చనిపోతున్న 20 కోట్లమంది ప్రజలను రక్షించుకోవచ్చు.

పైన మనంపరిశీలించినట్లు నిరాయుధీకరణ ఒప్పందంకుదిరి అమలులోకి వస్తే ఏటా సైనికావసరాల కోసం ఖర్చు పెట్టే సుమారు 55 వేలకోట్ల రూపాయలు (ఈ మొత్తంతో మన కృషి సుప్రణాళికల్లాంటివి అయిదు ప్రణాళికలను అమలు జరిపితే భారతదేశం సర్వతోముఖాభివృద్ధికి సంపూర్ణపునాది ఏర్పడుతుంది ప్రజలదారిద్ర్యం పోతుంది)తో 90 లక్షల నుండి కోటి మంది వరకూ సకల సౌకర్యాలూగల గృహవసతి కల్పించవచ్చు. 40 లక్షల మందికి 25 వేల ఆస్పత్రులను నిర్మించొచ్చు. అన్ని సౌకర్యాలూగల 50 పాఠశాలలు నెలకొల్పవచ్చు. లేదా కోట్లాదిమందికి వేలాది ఫ్యాక్టరీలలో ఉద్యోగవసతి కల్పించావచ్చు. ఉత్తర అట్లాంటిక్ సైనిక కూటమి మిలిటరీ ఖర్చు కి వేల కోట్ల రూపాయలు (1960 నాటి లెక్కలు) ఈ మొత్తంలో కి వంతు ఖర్చుపెడితే మనదేశంలో నిర్మితమైన భారతాంగల్ ప్రాజెక్టుల్లాంటివాటిని సుమారు అయిదింటిని నెలకొల్పుకోవచ్చు

మరో లెక్కను పరిశీలిద్దాం:

గత దశాబ్దంగా జరుగుతున్న ఆయుధోత్పత్తి పోటీకి వెచ్చించిన ధనంతో 15 కోట్ల వసతి గృహాలను నిర్మించుకోవచ్చు. అలాగే గత 4,5 సంవత్సరాలలోనూ యుద్ధంవల్లగాని మిలిటరీ కార్యకలాపాలవల్లగాని హరించుకుపోయిన మొత్తం 2,500 కోట్లని అంచనా. 1949-59 సంవత్సరాల మధ్య ఉత్తర అట్లాంటిక్ సైనిక కూటమిక్రింద ఖర్చయిన 50 వేల కోట్ల డాలరు అంటే 2 లక్షల 50 వేల కోట్ల రూపాయలూ, ఆ కూటమిలోని యూరప్ దేశాలన్నింటి మొత్తం సాంవత్సరిక జాతీయాదాయానికి మూడురెట్లు ఎక్కువన్నమాట! అంటే పారిశ్రామికంగా ఇప్పటికీ వెనుకబడి వారీ పద్ధతిలో అభివృద్ధి అయిన ఆ దేశాలను ఈ ఖర్చుతో ఇంకా ఎంతగా సంపన్నం చేయొచ్చో ఊహించుకోవచ్చు.

ఉదాహరణకు ఫ్రాన్స్ దేశాన్ని తీసుకుందాం: ఫ్రెంచి ప్రభుత్వం చేస్తున్న మిలిటరీ ఖర్చులపై "లా కైత్రీ" అనే ప్రముఖ ఫ్రెంచి పత్రిక యిలా వ్రాసింది. ఆయుధోత్పత్తికోసం ఫ్రాన్స్ ప్రతిఏటా ఖర్చు చేస్తున్న డబ్బుతో దేశంలో యింకా నూనె దీపాలతో కాలం గడుపుతున్న ప్రాంతాలన్నిటికీ విద్యుచ్ఛక్తి సప్లయి చేయొచ్చు. ఒక లక్షకిలోమీటర్ల (కిలోమీటర్ =0.62 మైళ్లు) పొడవున రోడ్లు నిర్మించవచ్చు. పేదరైతాంగానికి 2 లక్షల వసతిగృహాలను నిర్మించి పెట్టొచ్చు. మరో 2లక్షల మంది యువకులకు శ్రమానిర్మాణానికి గ్రాంట్లు యివ్వవచ్చు. 7 లక్షలమంది వృద్ధరైతులకు పెన్షన్లు యివ్వవచ్చు"

అలాగే అమెరికా పరిస్థితి కూడా మనం అందనా వేసుకోవచ్చు. పశ్చిమ రాజ్యాల ప్రతికల అంచనాలను బట్టి అమెరికా 1960 లో విదేశాల్లోని తన సైనిక స్థావరాల రక్షణకు వెచ్చించిన ధనం 1700 కోట్ల రూపాయలు 1959-60 లో అణురాకెట్ల నిర్మాణం కోసం రు. 1950 కోట్లు, సైనిక విమానాల నిర్మాణానికి రు 3,250 కోట్లు ఖర్చు చేసింది. సమగ్ర, సంపూర్ణ నిరాయుధీకరణ ఒప్పందం కుదిరి అందులోని మొదటిదశ అంటే అణ్వస్త్రాలు మోసుకెళ్ళే సాధనాలను, అణ్వాయుధాలను ఉత్పత్తిని ఆపివేసి, నిల్వల్ని ధ్వంసం చేయడం అమలులోకి వస్తే ఈ ఖర్చూ, అటాంటిక్ కూటమి సైనిక ఖర్చూ బ్రహ్మాండమైన అదా అవుతుంది.

ఈనాడు ఆయుధ పోటీవల్ల ఆటంకం కలిగి నిలిచిపోయిన అత్యవసర జాతీయ ప్రాజెక్టుల నిర్మాణానికి ఇతోధికంగా ఉపయోగించుకోవచ్చు. ఈ నాడు అమెరికా సాంఘిక సంక్షేమం, ప్రజారోగ్యానికి ఖర్చుపెట్టాల్సిన దానికన్నా 6-7 రెట్లు తక్కువ ఖర్చు చేస్తోంది. విద్యపై 8రెట్లు తక్కువ ఖర్చు చేస్తోంది. అంతేగాదు; నేడక్కడ 1 కోటీ 50 లక్షల గృహాలు చాలీచాలని స్థితిలో వున్నాయని "న్యూస్ వీక్" అనే పత్రిక రాస్తోంది. నేడమెరికా ప్రభుత్వం ప్రతి ఏటా సైనిక స్థావరాలపైన, మారణాస్త్రాలపైన ఖర్చు చేస్తున్న రు. 7 000 కోట్లూ వచ్చే కొలది సంవత్సరాలలో మొత్తం అమెరికాలో మురికి పేటల్లో నివసించే వారందరికీ తగిన ఇళ్లు నిర్మించడానికి ఎక్కువెక్కువ. ఇక అమెరికాలాంటి

శ్రీ ఎ. బి. కె. ప్రసాద్

అర్థికంగా మదించివున్న పెట్టుబడిదారీ దేశాలకి నిరాయుధీకరణవల్ల ఇంత లాభంవుంటే, అర్థికంగా వెనుకబడిన బడుగుదేశాలకు దాని ప్రభావం గొప్పగా వుంటుంది.

— అంతేగాదు, అసలు యుద్ధం వద్దూ అనుకుంటూంటే అణు యుద్ధం వస్తే అనుకుని, రక్షణ గృహాలలో సుమారు 6,800 కోట్ల డాలర్లను (అంటే రు. 81,500 కోట్లు) అమెరికా ఖర్చు పెట్టిందనీ, ఈ మొత్తం అమెరికా, విదేశాల కందించే సైనికేతర సహాయం కన్నా 20 రెట్లు ఎక్కువనీ ప్రపంచ శాంతి ఉద్యమ వాయకుడు ప్రసిద్ధ శాస్త్రవేత్త ప్రొఫెసర్ బెర్నాల్ తన "యుద్ధాలు లేని ప్రపంచం" (లెర్లుబిరౌట్ వార్) అన్న గ్రంథంలో వక్కాణించారు. బ్రిటన్‌లో కూడా వివిధ పరిశోధనా శాలల్లో పనిచేస్తున్న వారిలో సుమారుగా 32 మంది యుద్ధ పరిశోధనల్లోనే నిమగ్నులైవున్నారని మరికొన్ని అధికార లెక్కలవల్ల తెలిసింది.

అలాగే ఈనాడు ప్రపంచ జనాభాలో సుమారుగా 70 మందికి సరిపడా కాలరీలు (ఆహారం) అందడంలేదు కేంద్రీకృతంగా పనిచేయాలంటే కనీసం రోజుకి 2,700 కాలరీలన్నా కావాలి. మరి జనాభాలో సగానికి పగమంది అర్థాకలితో వుంటున్నవారే గదా. ఇలాగే ప్రపంచంలోని మొత్తంభూమిలో సాగుభూమి 10 శాతం మాత్రమే 6½ శాతం భూమిలో మాత్రమే ఒకటికన్నా ఎక్కువ పంటలు పండిస్తున్నారు. మరి మిగతా భువనంతటినీ సక్రమ వినియోగంలోకి తెచ్చి ఎక్కువ పంటలు పండివ్వాలంటే అందుకు అవసరమైన ఎరువులు, మేలిరకంవి తనాలు, యంత్రాలు వగైరా కావాలికదా. అన్ని దేశాలూ నిరాయుధ మైనప్పుడే ఈ బృహత్తర లక్ష్యం సాధ్యమవుతుంది మరి

మరో లెక్క చూద్దాం: పైన వివరించిన, ప్రపంచ దేశాలు చేసే సైనిక ఖర్చు రరి వేల కోట్ల రూపాయలూ, మొత్తం ఆఫ్రికాఖండంలోని దేశాలన్నీ ఆ మూలధనమైన సాంకేతిక, ఆర్థిక పునర్నిర్మాణానికి ఎక్కడెక్కడ అని సోవియట్ శాస్త్రవేత్తల అంచనా. ఏటా అన్నార్తులైన కోట్లాది ప్రజలకు తినినంత తిండిపెట్టడానికి ఈ మొత్తం బాగా సరిపోతుంది. ప్రపంచ శాలలో పైనికరీత్యా ఖర్చుపెడ్తున్న ఈ మొత్తములో ఒక్క శాతంతో అత్యంత ఉన్నత నైపుణ్యాంశల నిపుణుల అవసరం బాగా వున్న శాలలో 100 యూనివర్సిటీలు నెలకొల్పి, వాటికి అవసరమైన సకల పరికరాలూ, ఇతర సౌకర్యాలనూ ఏర్పాటు చేయవచ్చు.

నిరాయుధీకరణవల్ల బడుగు దేశాలకు లాభం ఏమిటి ?

ఇంతవరకూ మనం చదివిన దాన్నిబట్టి నిరాయుధీకరణవల్ల నష్టాలు, నిరాయుధీకరణవల్ల లాభాలనూ ఆయా ప్రత్యేక దేశాలప్రాతిపదికగా మాత్రమే చర్చించుకొంటూ వచ్చాము కాని ఇప్పుడు నిరాయుధీకరణవల్ల బడుగు దేశాలు ఎంతవరకు లాభిస్తాయన్న విషయమై మనం పరిశీలిద్దాం

నిరాయుధీకరణవల్ల ఏ సోషలిస్టు దేశమో, మరే దేశమో కాదు. మనమంతా ప్రపంచమూ లాభిస్తుంది. ముఖ్యంగా శతాబ్దాలుగా పరాధీన స్థితిలో వలస సామ్రాజ్యవాద బానిసత్వం కింద మగ్గి ఇటీవలనే స్వాతంత్ర్యం పొందిన, పొందనున్న ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికాదేశాల ఇతోధికార్థిక అభివృద్ధికి నిరాయుధీకరణవల్ల సదవకాశాలు లభిస్తుంది. ఈనాడు ఈమూడుఖండాలలోని దేశాలూ ఆర్థికాభివృద్ధిలో పశ్చిమ దేశాలకన్నా చాలా వెనుకబడివున్నాయి. అభివృద్ధిచెందిన పెట్టుబడిదారీ దేశాల్లో సాలుసరి తలసరి ఆదాయం సుమారు 7,000 రూపాయలుంటే, ఆసియా ఆఫ్రికా, దక్షిణ అమెరికా దేశాల్లో తలసరి ఆదాయం రు 600 లు మాత్రమేవుంది. అంటే పెట్టుబడిదారీ దేశాల్లో తలసరి ఆదాయం 12 వంతులుంటే ఈ దేశాల్లో ఒక్క వంతు అన్నమాట!

ఈ బడుగు దేశాలలో ఆర్థిక వనరులు లేదా నిధులు కొరతగా వున్నందువల్ల వాటి జాతీయ ఆర్థిక వ్యవస్థ పురోగతికి చేసే దీర్ఘకాల ప్రణాళికలు దెబ్బతింటున్నాయి ఇందు నిమిత్తం ఈ దేశాలకు అవసరమైన నిధులెంతో ఖచ్చితంగా లెక్కగట్టగలం కష్టం

(మిగతా 4 వ పేజీలో)



లౌకికజీవితంలో ఆధ్యాత్మికవాదం!

క్రమేణ్లో భౌతికవాదానికి మాత్రమే చోటున్నదని కిందటి వారం రాశాను. నిజానికి ఈనాటి కళల్లో, ముఖ్యంగా సాహిత్యంలో, భౌతికవాదమే హెచ్చుగా కనిపిస్తుంది. ఇందు కు భిన్నంగా కొట్టగొచ్చినట్లు కనబడేవి సినిమాలు మాత్రమే

మన సినిమాలలో ఆధ్యాత్మికశక్తుల విజృంభణ మనం తరచు చూస్తూ ఉంటాం. ఏ చిత్రంలోనైనా ఆధ్యాత్మికశక్తుల విజృంభణ ఏమాత్రమూ కనిపించకపోతే మనకు సినిమా చూచినట్టే ఉండదు. సాధారణంగా ఈ ఆధ్యాత్మిక శక్తులు కథానాయకుని చెన్నంటి ఉంటాయి. (ఇలాంటి శక్తుల మనం కాల్పనికమ్ అని అనుకుంటాం కాని అవి కాల్పనికమ్ కాదు. అవి వాస్తవికమ్ అనుకోవడం మనం కాల్పనికమ్ అనుకోవడం కన్నా సరి. వివరించి చెప్పగలడా? కృష్ణమీనన్ కు వ్యతిరేకంగా ప్రచురించిన కాంగ్రెసు వాళ్ళున్నప్పుడు, కృష్ణమీనన్ విజయం కోసం శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ముడుపులు కట్టిన కాంగ్రెసువాళ్ళు లేరుకుండ గూడదూ?

చెప్పవచ్చిందేమంటే మంత్రులు ముడుపులు చెల్లించుకు వేటందుకు తిరుపతి వెళ్ళి ఉంటారు ముడుపులు కట్టగానే సరా, వాటిని చెల్లించాలి. వ్యక్తిగతంగా కట్టుకునే ముడుపులను మంత్రిగా తాను ఎందుకు చెల్లించాలి? అంటుకోయ్ ఖర్చు ప్రజలెందుకు భరించాలి అనవచ్చు. ప్రజలు భరించకతప్పేమరుంది? ఇకనుంచీ జరిగే మూడు ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెసు అభ్యర్థులంతా మంత్రిపదవి అంటాయని ఒక స్టాండర్డ్ ప్రవీణుడు అంటనా వేస్తు

(మిగతా 4 వ పేజీలో)

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

వెంటబెట్టుకు తిరిగేవారిని ఆధ్యాత్మికశాస్త్ర పరిభాషలో "సెన్సిటివ్"లూ, "మీడియమ్"లూ అంటారు) కథానాయకుని అన్యాయం జరిగే ఘట్టాలలో పిడుగుల చప్పుళ్ళూ, పెంపుల కాంతులూ సాగుతాయి. భూమిద్దరిల్లిపోతు ది ఒకప్పుడు అటూఇటూ ఒరిగిపోతుంది. ఒక్కొక్కప్పుడు (స్టాక్ షాట్లు లభ్యమైతే) మేఘాలు సుర్రుతిరుగుతాయి. అగ్నిపర్వతాలు బద్దలై లావా ప్రవహిస్తుంది. పులులూ సింహాలూ పరుగుతీస్తాయి ఇవి "ఫీజికల్ మాని ఫెసేషన్స్" అన్నమాట.

సినిమాలలో తిరుపతి కూడా ఉంటుంది. తన భర్త అయిన హీరోనూ ఎవరన్నా నెత్తిమీద ఒకటి పెట్టగానే, ఆదెబ్బ పతివ్రత అయిన హీరోయిన్‌కు ఎంతదూరాన ఉన్నాసరే, వినిపించి తీరాలి. అది బాణ్ఫీసు ఆధ్యాత్మిక శక్తులు డెబ్బు గుంజుకొస్తాయి. సినిమాలలో పాత్రపోషణకూ; క్లయిమాక్సుల ఎగదోతకూ ఆధ్యాత్మిక శక్తులనుపయోగించుకోవడం గానాడ్డి తన్నిగ్యాకలు ఇవాన్ని ఏ స్థితికి తెచ్చారంటే, సత్యజిత్ రాయ్ పిక్చర్లు ఎవరూ చూడటంలేదు, శాస్త్రీయత తప్ప

ఇదే దుస్థితి మన రాజకీయ నాయకులకుపట్టింది. స్వతంత్ర భారతం పుట్టినది మొదలు ప్రతి రాజకార్యానికీ పంచాంగాలు చూసి ముహూర్తాలు పెడుతున్నారు. తూతూ మేళాలు వాయిస్తున్నారు. కొట్లనిప్రాజెక్టులమ్కాడా గుమ్మడికాయ కొట్టేటప్పుడు మంత్రోచ్చారణగా, తూతూ మేళాలు కంసాలపాటలు ఇరుకుతున్నాయి (ప్రతిరోజూ మనం కాఫీహౌస్ మ్యూజిక్ కంటే శ్రీ

విశాలాంధ్ర

సీరియల్:

విశ్వకవి రవీంద్రుడు

(జీవిత చరిత్ర)

శ్రీకాకుళగీతములో గవి, తల్లి బిడ్డల సంభాషణము నిట్లు వ్రాసినాడు:—

'అమ్మా నే నెచ్చటనుండి వచ్చితిని?
నీవు నన్నెచ్చట బడసితిరి?

అని పసిపాప అడిగెను. తల్లి ఆనంద బాష్పములతో పాపను హృదయము కు హత్తుకొని ఇట్లు సమాధానము చెప్పెను:

"ముద్దుల పాపా
నీవు నా ఆకాంక్షగా
నా హృదయములోనే
దాగి యుంటివి
నేను చిన్నతనమున ఆడుకొన్న
బొమ్మలలో నీవేయుంటివి"

మరొక గీతములో యేమన్నదున్న పసివానితో గవి యిట్లనెను:

బాబూ నన్నీ రేల వెన్నెలవు?
ఎందుల కేడ్చుచుంటివి?
వ్రాసుకొనుచు చేతులనిండా
బట్టలనిండా నీరానురకలు
చేసుకున్నావని,
శుద్ధతి లేనివాడవని
అంతా అవహేళన చేసినారా?
పరవాలేదు, యేడ్వకు,
నా రగడెడిమాటలు పట్టించుకోకు,
చిన్నారి పొన్నారి చిట్టిబాబూ
అందమైన వస్తువులన్న
నీ కమితమైన ప్రీతియని
అందరికీ తెలుసులే.

ఇట్లు రవి బాలల మన స్తత్వమును, వారి హావభావములను ముద్దులొలుకు పద్యములో విడమరచి చెప్పి, మానవునికి ఆత్మజ్ఞానము కలుగచేసి యున్నాడు. అతడు మానవ జీవితములో అల్పాంశములనే గ్రహించి వాటిని ముత్యములుగా తీర్చిదిద్దినాడు. ఆ ముత్యములనునుపులో, కాంతిలో ప్రకృతిని, ప్రణకుమును, ప్రాపంచిక జీవిత పురామణీయతను మనం దర్శించగలుగుచున్నాము.

నాటకకర్త

రవీంద్రుడు గొప్ప నాటకకర్త. ఆయన బాల్యమునుండియు నాటకములను మిగుల ఆసక్తితో చూచెడివాడు కవియైన పిమ్మట నాటకరచనయున్నను, నంచుటయున్నను అధికోత్సాహము చూపెడివాడు

రవి రచించిన మొదటి నాటకము 'వాల్మీకి ప్రతిభ'. ఈ నాటకములో వాల్మీకి జీవితము, రామాయణ రచన కథావస్తువులు ఇరవయ్యవ శతాబ్దంలో విజయవంతముగా ప్రదర్శింపబడుటతో ఆయన శేష ఇతర నాటకములను రచించి శాంతినికేతన విద్యార్థులచే ప్రదర్శింపజేసెను. గేయములోని నాటక సమాజములుకూడ రవి నాటకములను పలుతావుల ప్రదర్శించెను

రవీంద్రుని నాటకములలో ప్రథమముగా చెప్పుకోదగినది 'డాక్ ఘరి — అనగా పోస్టాఫీసు. ఈ నాటకము కథ యిది: మాధవ్ అనునాతనికి పిల్లలు లేరు. అతడు అమల్ అను బాలుని పెంచుకొనెను. ఆ బాలుడు చిత్రమైన వాడు. ఎల్లప్పుడూ ఏవియో ఊహించుకొనెడివాడు ఒకమారతడు జబ్బుపడెను వైద్యుడు ఆ బాలునికి గాలి, నెమ్మదితగులకూడదనెను. మాధవ్ అతనిని ఒకగదిలో పెట్టి బైటికిపోకుండ చేసెను బయటి ప్రపంచమును చూడవలెనని అమల్ కుతూహలపడెడివాడు తన గది కిటికీకుండి బైటికి చూచుచుండెడివాడు పెరుగమ్ము అబ్బిరాగా అతనితో మాట్లాడువాడు. గ్రామకాపలాదారు రాగా దూరముగా కట్టబడుచున్న ఇల్లేమిటని యడిగెను. అతడది పోస్టాఫీసని చెప్పెను. అమల్ తనకు రాజుగారిదగ్గరనుండి ఉత్తరము వచ్చునా అని యడిగెను. అతడు రాజుగారుచిన్న పిల్లలకు చిన్న ఉత్తరములు పంపెదరని చెప్పెను. గ్రామాధికారివచ్చి 'నీకు రాజుగారిదగ్గరనుండి ఉత్తరము కావలెనా?' అని కోపగించుకొనెను సుధను పూలమ్మాయివచ్చి అమల్‌తో ఆప్యాయముగా మాట్లాడి తాను మరల వచ్చి పూలిచ్చెదననిచెప్పి వెడలిపోయెను అమల్ జబ్బు తీవ్రమయ్యెను. ఎవరో వచ్చి తలుపుతట్టి తాను రాజుగారి సేవకుడనియు, రాజుగారు రాత్రికి వచ్చెదరనియు చెప్పెను. రాజుగారి వైద్యుడు వచ్చి ఆ బాలునికి మంగిచ్చును అమల్ నిద్రపోయెను. అది దీర్ఘనిద్ర. అతడు మరల లేవలేదు. అతడు నిద్రలోనుండగా సుధవచ్చి చూచి అతడు లేవగానే తాను వచ్చిపోయినట్లు చెప్పమనెను. ఈ నాటకములో మానవ జీవితమును గూర్చిన గొప్ప వేదాంతమున్నదని అభిజ్ఞులనిరి. ఇది లండనులో బర్లండు నటీనటులచే ప్రదర్శింపబడగా ఇక్కడ రచనయని ప్రేక్షకులు ప్రశంసించిరి.

రవీంద్రునికి గొప్ప ప్రశస్తి తెచ్చిన నాటకము "చిత్రాంగద". పదునుట కిది యొక శృంగార కావ్యమువలె నుండును. చిత్రాంగద మణిపుర రాజకన్య. తండ్రి ఆమెను పుత్రునితో సమానముగా పెంచి సకల విద్యలు నేర్పించెను. ఆమె పురుష వేషము ధరించి తిరిగెడిది. ఒకనాడామె వేటకు పోయి ఒక పురుషుని చూచెను. అతనిని చూచుటతోడనే తానొక స్త్రీ యన్న

శ్రీ డి. రామలింగం

సంగతి ఆమెకు గుర్తుకువచ్చెను. అతడు తాను అర్జునుడని చెప్పెను. ఆమె అతనిని మోహించెను. కాని అతడు తాను బ్రహ్మచర్యవ్రతములో నున్నానని చెప్పి ఆమెను నిరాకరించెను చిత్రాంగద అతనిమీదనిచ్చి మదనుని, వసంతుని ప్రార్థించెను. వారు ఒక సంవత్సరకాలము వసంతశోభ. ఆమె తనూలతను పరిపేష్టించియుండునట్లను గ్రహించిరి. ఆమె అద్వితీయసౌందర్యవతి యయ్యెను. అర్జునుడామె అందమును చూచి ముగ్ధుడై ఆమెను చేపట్టెను వారిద్దరూ స్వర సౌఖ్యము లనుభవించుచుండిరి. కాని చిత్రాంగద తన సౌందర్యము అస్థిరమనియు, తా నాతనిని మోసగించుచున్నానేమో యనియు లోలోన బాధపడుచుండెను ఆమెయే రాజకన్యయైన చిత్రాంగదయని అర్జునునికి తెలియదు ఆ రాజకన్యను గూర్చి ఒకనాడతడు తలపోయుచుండగా ఆమె కురూపియని చిత్రాంగద చెప్పెను. అయినను అతడామెను మరువలేదు ఆ రాజ్యములోని ప్రజలు తమ రాజుగారి కుమార్తె వీరాంగనయనియు, దొంగలను దురాక్రమణదారులను తరిమి వేసెనదనియు, కొంతకాలమున ఆమెకనబడుట లేదనియు అర్జునునితో చెప్పెను. చిత్రాంగద తన వద్దకు వచ్చినప్పుడు అర్జునుడు దారాజకన్యను గూర్చిన వివరములు చెప్పమనుచుండెను ఆమెకు శారీరక సౌందర్యం లేదని చిత్రాంగద చెప్పుచుండెను. ఇంతలో ఒక సంవత్సరము గడచెను. చిత్రాంగద సౌందర్యము మాయమయ్యెను. ఆమె తనను నిజరూపమును అర్జునునికి చూపించి అతని సుఖదుఃఖములయందు తనను సహధర్మచారిణిగా చేసుకొనమని అర్థించెను. అర్జునుడు తాను ధన్యుడనని చెప్పి ఆమెను స్వీకరించెను. ఈనాటకము యూరోపుఖండ భావములన్నిటిలోకి అనువదింపబడి ఎన్నోమార్లు ప్రదర్శింపబడెను.

(సశేషం)

ఏటిమన్సు (లండన్) పైవు షార్టు హిందు, కామర్సు జూన్ 62 పరీక్షలకు 2-4-62వరకు దరఖాస్తులు వంపవచ్చును. S. S. L. C. తప్పినవారుకూడా అర్హులు. వివరములు 25 న. పై. ది మోడరన్ పైవు ఇన్‌స్టిట్యూట్., విజయవాడ - 1.

ప్రసాద్ గోల్డ్ ప్లేటెడ్ పెన్సు
అందరికు నచ్చునది
శ్రీ ప్రసాద్ పెన్ వర్క్స్, బజాజనగర్, విజాగ్.

నాకాస్
నేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవసరంలేదు ఈ వ్యాధి గ్రస్తులనుగాను 30 సంవ పరీక్షధనా ఫలితంగా లభ్యపరచుకొనబడి, పగటి హింస క్రియలను మూలికలతో తయారైన ఆయుర్వేదౌషధం ఎంతో మొండి వ్యాధికైనా తక్షణమే బాధ నివారింపజేయుటయేగాక కొంతకాలము పేరిచిన తిరిగి మరాపెట్టదు
8 బోతు 8-75, బోసీజి ప్రత్యేకం,
ఇండియన్ మెడిసన్‌హౌస్,
విజయవాడ - 2.

పిన్న పెద్దలచే తృప్తికరముగా వాడబడుచున్నది
కృష్ణవేణి సిరా
40 సంవత్సరములకు పైబడిన ఖ్యాతిగలది
ROYAL BLUE Krishnaveni
సోల్ ఏజంట్లు
నేషనల్ ప్రొడక్ట్స్ సిండికేట్, మద్రాసు - 21.

నాణ్యతకు కార్యసఫలతకు పెట్టింది పేరు
బ్రైటెక్స్
దీపములు
మాంటిల్సు
స్టవులు
బాజల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్
కలకత్తా
దక్షిణ ఇండియా ఏజెంట్లు — మెస్సర్స్ కె. రాంచన్ & కో., (1916) 541, జూనపల్లి హైరోడ్, మద్రాసు - 3

బల్గేరియన్ కథానిక :

ఒక జీవితగాథ

మారియా గ్రౌబెష్‌లీవా

ఆవు ఈనిన రాత్రే పశువులశాలలో ఆమె జన్మించింది. ఆవు బాధతో అరిచింది. పిల్లతల్లి గడ్డిమీద పండుకుని పురిటినొప్పులు భరించలేక ఏడ్చింది.

ఆవు ఈనిందుకు వారింతో సంతోషించారు కాని బిడ్డ నెమ్మదిగా లెక్కచెయ్యలేదు తల్లిపిల్లా గ్రామంనుండి తరిమివేయబడినారు

ఈ విధంగా నాట్సా యీ ప్రపంచంలోకి వచ్చింది. ఆమె తల్లి ఎక్కడైనా పాలిపని దొరుకుతుందేమోనని గ్రామంతా తిరిగింది. ఒక యిటినుండి ఇంకో ఇంటికి వెళ్ళివస్తుండేలా బిడ్డను తనతో తీసుకువెళ్ళేది ఆమె సందర్శకుల్లో నూనూగుదులుతుడవడం, గిన్నెలుతోమడంచేసేది పనులు చేసినప్పుడు పసిబిడ్డ చిరిగిన కంబళిపై నేలమీద పడుకుని నిద్రపోవడమా, ఏడవడమా చేసేది మధ్య మధ్య తల్లి పనివదిలి పిల్లకి పాలిస్తడంపనిచేయించుకుని సేయజమానురాళ్ళకు యిష్టం లేకపోయింది. పిల్లను యింటివద్దవదిలి పనిలోకి రమ్మని చెప్పేరు. ఆమె అలాచేయలేకపోయింది. అదువల్ల పనులన్నీ పోయాయి.

తీరా కాలంలో ఒకరోజు సాయంత్రము ఆ స్త్రీ ఒక ఇంటి తలుపు మెల్లగా త్రోసి చూసి, తన కోటు తీసి నేల పరిచి నిద్రపోతున్న బిడ్డను దాని మీదపడుకోబెట్టి, కిట్టు తుడుచుకుంటూ గబగబ నడిచి వెళ్లిపోయింది

ఒక చాకిలిమనిషి పనిబిడ్డను తీసుకుపోయింది. అది ముసిలిది. దానికి నలుగురు పిల్లలు ఇది వరకు చచ్చిపోయారు. ఈ పసిబిడ్డను ముద్దుగా పెదుకొని